ప్రజాశక్తి

మంగళవారం 18 ఏప్రిల్ 2023 5

శ్రీ సత్యసాయి

ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతన్న ఆశా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి

చిత్రావతిపై అదానీ కన్ను..!

అదానీ సంస్థలపై దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున దుమారం రేగుతున్నా రాష్ట్రంలో మాత్రం ఆయన సంస్థ పవర్ ప్రాజెక్టుల విషయంలో మాత్రం ముందుకే వెలుతోంది. చిత్రావతి ప్రాజెక్టుపై పంప్డ స్టోరేజీ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆ సంస్థకు ముందుకెళుతున్నట్టే కనిపిస్తోంది. 500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఇక్కడ పంప్డ స్టోరేజీ పవర్ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ఇది వరకే మంజూరు చేస్తున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. మంత్రివర్గ సమావేశంలో ఆ సంస్థ ఏర్పాటుకు 400 ఎకరాల వరకు భూమిని కేటాయిస్తూ నిర్ణయం సైతం చేసింది. దీనిపై అప్పట్లో విమర్శలు సైతం వెల్లువెత్తాయి. అయినా అదానీ పంప్డ స్టోరేజీ ప్రాజెక్టు పనులు మాత్రం జిల్లాలో ముందుకు సాగుతున్నట్లు కన్పిస్తున్నాయి.

- అదానీ పంప్డ స్టోరేజీ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు యత్నం
- వచ్చే నెల పర్యావరణ అనుమతులపై గ్రామ సభలు
- సోలార్ పవర్ ప్రాజెక్టు సగానికే మొదటి దశ పరిమితం ?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అదానీ సంస్థపై ప్రపంచ వ్యాప్తంగా ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో భూములను ఆసంస్థకు కేటాయించడం ఏమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. విమర్శలు ఎన్ని వచ్చిన అదానీకి కేటాయింపులు మాత్రం తగ్గలేదు. అనుమతులన్ని లభించి ఉండటంతో అదానీ ఎనర్జీ చిత్రావతిపై 500 మెగావాట్ల సామర్థ్యంతో పంప్డ స్టోరేజీ పవర్‌ప్లాంటు ఏర్పాటుకు సిద్ధపడుతోంది. దీనికి అవసరమైన పర్యావరణ అనుమతులకై మే మొదటి వారంలో పర్యావరణ అనుమతులకై కాలుష్య నియంత్రణా మండలి ఆధ్వర్యంలో పబ్లిక్ హియరింగ్ జరిగే అవకాశాలున్నట్టు సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు నాలుగింటిని రాష్ట్ర ప్రభుత్వం అదానీ సంస్థకు కట్టబెట్టింది. అందులో చిత్రావతి ఒకటి కాగా, గండికోటపై వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో మరో ప్రాజెక్టుకు అనుమతినిచ్చింది. ఇప్పుడు చిత్రావతిపై నిర్మంచబోయే ప్రాజెక్టు పనులు పురోగతిలోనున్నట్టు తెలుస్తోంది. అటు సోలార్, ఇటు హైడ్రో పద్ధతిలో రెండింటి ద్వారా విద్యుత్ ఉత్పత్తి ఈ ప్రాజెక్టు ద్వారా చేపట్టాలన్నది లక్ష్యం. ఇక్కడ కేటాయించిన భూమి మొత్తం ప్రభుత్వ భూమియే ఉన్నట్టు సమాచారం. ఎకరానికి ఐదు లక్షల రూపాయల చొప్పున భూ కేటాయింపులు జరిపేందుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్టు సమాచారం.

సోలార్ ఎనర్జీ పనులపై వెనక్కు తగ్గారా..?

అదానీ సంస్థ అనంతపురం జిల్లా పరిధిలోని రాయదుర్గం ప్రాంతంలో ఏర్పాటు చేయతలపెట్టిన సోలార్ ఎనర్జీపై కాస్త తగ్గినట్టు కనిపిస్తోంది. మొదట 15 వేల ఎకరాల్లో సోలార్ ఎనర్జీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్టు ప్రచారం సాగింది. ఈ మేరకు గ్రామాల వారీగా భూసేకరణకు అవసరమైన కసరత్తును జిల్లా నెడ్‌క్యాప్ సంస్థ చేపట్టింది. అదానీ సంస్థపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో రైతుల్లోనూ అయోమయం, గందరగోళం నెలకొంది. భూములు ఇచ్చాక ఏడాదికి ఇస్తామన్న లీజు ఇస్తారా లేదా అన్న సందేహాలు సైతం వ్యక్తయ్యాయి. ఈ నేపథ్యంలో అదానీ సంస్థ కూడా సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుపై కాస్త వెనక్కు తగ్గినట్టు కనిపిస్తోంది. ప్రస్తుతం రాయదుర్గం ప్రాంతంలో ఏర్పాటు చేసే సోలార్ ప్లాంట్ మాత్రం 7500 ఎకరాలకే పరిమితమయ్యేందుకు సిద్ధపడినట్టు సమాచారం. ఇంకా అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. అయితే ఏర్పాటు పనుల్లో మాత్రం ఆ సంస్థ నిమగ్నమై ఉంది. ఏది ఏమైనా ఉమ్మడి అనంతపురం జిల్లాలో అదానీ సంస్థ చిన్న చిన్నగా పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన కసరత్తును కొనసాగిస్తూపోతూనే ఉంది. ఈ ప్రాజెక్టులను 2028 నాటికి పూర్తి చేసే లక్ష్యంతో ముందుకెలుతున్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వం కూడా అందుకు అవసరమైన తోడ్పాటు, సహకారాన్ని అందించే విధంగా చర్యలు చేపడుతూపోతోంది.

ఆశాలతో వెట్టిచాకిరీ

- కనీస వేతనాలు ఇవ్వకుండా అన్యాయం
- సమస్యలను తక్షణం పరిష్కరించాలి
- ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

కనీస వేతనాలను అమలు చేయకుండా, ఇతర సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం ఆశా కార్యకర్తలతో వెట్టి చాకిరీ చేయించుకుంటోందని, ఇది దుర్మార్గమైన చర్యని ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి తెలిపారు. ఆశాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం నాడు శ్రీ సత్యసాయి జిల్లా వైద్యాధికారి కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు మండుటెండలో ఈ ఆందోళనను నిర్వహించారు. ధర్నాలో జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది ఆశ వర్కర్లు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ధనలక్ష్మి మాట్లాడుతూ ఆశ వర్కర్లు గత 15 సంవత్సరాలు నుంచి వైద్య ఆరోగ్య సేవలు అందించడంలో ఎనలేని కృషి చేస్తున్నారని చెప్పారు. ఇంత పని చేస్తున్నా వీరిని ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.పదివేల వేతనమిచ్చి పదివేల పనులు చేయించుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వ సెలవులు, ప్రసూతి సెలవులు ఇవ్వడం లేదన్నారు. ఆదివారాలు సైతం పనులు చేయిస్తున్నారని తెలిపారు. పని ఒత్తిడితో ఆశాలు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి వీరిపై పని భారం తగ్గించి, సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన పనిచేయని సెల్‌ఫోన్లను వెనక్కు తీసుకుని కొత్తఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు .24 గంటలు సచివాలయం ఎఎన్ఎంల వెంట తిరగకుండా పనివేళల్లో మాత్రమే వారి వెంట ఉండాలే చూడాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. మే 10వ తేదీలోపు ఆశా వర్కర్ల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్త సమ్మెకు సిద్ధం అవుతామని తెలిపారు. అనంతరం 10 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా వైద్యాశాఖధికారి ఎస్‌వి.కృష్ణారెడ్డికి అందజేశారు. ఈ సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రతి నెలలో నాలుగో మంగళవారం ఆశా వర్కర్ల జిల్లా కమిటీ సభ్యులు, నోడల్ అధికారులతో సంయుక్తం సమావేశం నిర్వహించి సమస్యలపై చర్చిస్తామన్నారు. ఎఎన్ఎంలు చేయాల్సిన ఎన్సీడీ పనులను ఆశాలు చేయకుండా ఎఎన్ఎంలకు సహకరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల సచివాలయంలో ఉండకుండా ఫీల్డ్‌లో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తమ పరిధిలోని మిగిలిన సమస్యల పరిష్కారానికి కూడా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా శ్రామిక మహిళా సంఘం అధ్యక్షురాలు దిల్షాద్, ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సౌభాగ్య, గౌరవాధ్యక్షులు సాంబశివ, జిల్లా అధ్యక్షులు త్రివేణి, కోశాధికారి అనూష, మున్సిపల్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సిఐటియు నాయకులు బాబావలతో పాటు జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరకొండపై కారు ప్రమాదం

- ప్రయివేటు పాఠశాల కరస్పాండెంట్ మృతి
- ప్రమాదమా.? ఆత్మహత్యా.? అన్న కోణంలో విచారణ

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల పరిధిలోని కొండమీదరాయుని దేవరకొండపై ఓ కారు సోమవారం ఉదయం ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న అనంతపురానికి చెందిన శ్రీవిద్యానికేతన్ ప్రయివేటు పాఠశాల కరస్పాండెంట్ ఉమాపతి అక్కడికక్కడే మృతి చెందాడు.కాగ ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా.? లేక కరస్పాండెంట్ ఆత్మహత్య చేసుకున్నాడా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన మేరకు ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... అనంతపురం నగర్‌కు చెందిన శ్రీవిద్యానికేతన్ ప్రయివేటు పాఠశాల కరస్పాండెంట్ ఉమాపతి(56) సోమవారం ఉదయం డ్రైవర్‌తో కలిసి కారులో కొండమీద రాయుని స్వామి దర్శనానికి సోమవారం ఉదయం వెళ్లాడు. అక్కడ దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో అనంతపురం బయల్దేరారు. ఈ సమయంలో కాసేపు ఫోన్‌లో మాట్లాడుకోవాలంటూ ఉమాపతి డ్రైవర్ నుంచి కారు బయట ఉంచి కారు తలుపులు వేసుకున్నాడు. కొంత సేపటి తరువాత కారు అక్కడి నుంచి మందుకెళ్లి కొండపై నుంచి పల్టీలు కొడుతూ కిందపడింది. కొండపై నుంచి కారు కిందపడడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో అందులో ఉన్న ఉమాపతి అక్కడికక్కడే మృతి చెందాడు. కాగ ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా.? లేక ఆయన ఆత్మహత్య చేసకున్నాడా అన్న కోణంలో పోలీసులు దర్యాపు చేస్తున్నారు. కొండపై నుంచి కారు పల్టీలు కొట్టే సమయంలో డ్రైవర్ తీసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున ప్రచారం అయ్యింది.

కొండపై నుంచి కిందకు పడి గురై నుజ్జునుజ్జు అయిన కారు

ఉద్యోగులు స్థానికంగానే నివాసం ఉండాలి

- 25వ తేదీలోపు అంగన్‌వాడీల నియామకం పూర్తికావాలి
- కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

మండల, డివిజన్, జిల్లా అధికారులు పనిచేసే చోట.. ప్రధాన కార్యాలయాల ప్రాంతాల్లో కచ్చితంగా నివాసం ఉండాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. సోమవారం నాడు పుట్టపర్తి కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నుంచి వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనులపై టెలీకాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో ఎంపీడీవో, తహశీల్దార్, పోలీస్, పంచాయతీరాజ్, హౌసింగ్, ఇతర అన్ని శాఖల అధికారులు ఒకే చోట నుంచి పాల్గొనాలన్నారు. వచ్చే సోమవారం నుంచి అందరూ ఒకే చోట కూర్చోవాలని, అక్కడే అందరూ అర్జీలను స్వీకరించాలన్నారు. ఉద్యోగులు అందరూ స్థానికంగానే ఉండాలనే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలన్నారు. ప్రధాన కార్యాలయం నుంచి బయట ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే ఉన్నతాధికారులతో అనుమతి తీసుకుని వెళ్లాలని సూచించారు. అనుమతి తీసుకోకుండా వెళ్తే చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా అధికారులు, డివిజన్, మండల అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపిడిఒలు పనిచేసే చోట నివాసం ఉండడం వల్ల కిందిస్థాయి అధికారులు, సిబ్బంది కూడా స్థానికంగానే ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. అధికారులంతా స్థానికంగానే ఉండాలన్నారు. అధికారులు స్థానికంగా నివాసం ఉన్నారా.. లేదా..? అనే దానిపై ఆయా శాఖల అధికారులు తనకు నివేదిక అందజేయాలన్నారు. ప్రతి శుక్రవారం జిల్లా అధికారులు పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడీ కేంద్రాలు, పీహెచ్సీలు, ఆస్పత్రులను తనిఖీలు చేపట్టాలన్నారు. అక్కడ నెలకొన్న సమస్యలను తమకు తెలియజేయాలన్నారు. వేసవికాలం మొదలైన నేపథ్యంలో ఎండలు ఎక్కువగా ఉన్నాయని, మండల తహశీల్దార్, ఎంపీడీవో, కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల నియామకం ఈనెల 25 నాటికి పూర్తి కావాలన్నారు. కుటుంబ వైద్యుడు విధానం కింద సచివాలయాల్లో డాక్టర్ల ఫోన్ నెంబర్లు, పేర్లు ప్రదర్శించాలని సూచించారు. గడపగడపకు మన ప్రభుత్వం కింద గుర్తించిన పనులకు వెంటనే అనుమతులు తీసుకుని వాటిని సకాలంలో పూర్తి చేసేలా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. వివిధ పత్రికల్లో వచ్చిన వార్తలకు సంబంధించి నిజానిజాలు పరిశీలన చేసి నిజం ఏమిటో తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఒ కొండయ్య, సిపిఒ విజయ్ కుమార్, ఐసిడిఎస్ పీడీ లక్ష్మి కుమారి, ఇన్‌ఛార్జి డిఇఒ మీనాక్షి, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ శివారెడ్డి, జడ్పీ సీఈవో భాస్కర్ రెడ్డి, డిఎంహెచ్ఒ డా॥కష్ణారెడ్డితో పాటు తహశీల్దార్లు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

స్పందన అర్జీలను నిర్లక్ష్యం చేయొద్దు

పుట్టపర్తి అర్బన్ : వివిధ సమస్యల పరిష్కారంపై ప్రజలు స్పందనలో ఇచ్చే అర్జీల పరిష్కారంపై నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో డిఆర్ఒ కొండయ్య, ఆర్డీవో భాగ్యరేఖ, వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందన గ్రీవెన్స్‌లో అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపించాలన్నారు. స్పందన గ్రీవెన్స్‌లో రెవెన్యూ సమస్యలపై ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేకంగా దష్టి సారించాలన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్లో అర్జీలు రాసే సమయంలో, రిజిస్ట్రేషన్ల దగ్గర అర్జీదారుడికి ఎలాంటి ఆలస్యం లేకుండా చూడాలని, ఇందుకోసం ఎక్కువ మంది సిబ్బందిని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ విజయ్ కుమార్, డ్వామా పీడీ రామాంజనేయులు, పీఆర్ ఎస్ఈ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డీఆర్డీఏ పీడీ నరసయ్యతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇంతియాజ్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సహకార సంఘాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇంతియాజ్, కోఆపరేటివ్ సొసైటీస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కో ఆపరేటివ్ సొసైటీ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం స్థానిక కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి వల్ల సహకార సంఘాలు నిర్వీర్యం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించేందుకు కుట్ర జరుగుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2050 ప్రాథమిక సహకార సంఘాల్లో 7500 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. వారందరికీ ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి 62 ఏళ్ల సర్వీసు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అలాగే పిఎసిఎస్‌లలో 50 శాతం వాటాలను ప్రయివేటు కంపెనీలు, వ్యక్తులకు ఇస్తూ రైతు భరోసా కేంద్రాల్లో విలీనం చేస్తూ చేసిన చట్ట సవరణలు రద్దు చేయాలన్నారు. జీవో 36, జీవో 90 ప్రకారం వేతనాలతోపాటు ఇతర బెనిఫిట్స్ లను వెంటనే అమలు చేయాలని, ధాన్యం సేకరణలో ఇబ్బందులు తొలగించాలని, సహకార సంఘాలకు ఆదాయపన్ను పూర్తిగా మినహాయించాలని, ఇప్పటికే బ్యాంకులు వసూలు చేసిన టిడిఎఫ్ మొత్తాలను తిరిగి సంఘాలకు జమ చేయాలన్నారు. ఆయా సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ అరుణ్‌బాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, నాయకులు బొజ్జప్ప, కృష్ణారెడ్డి, మహేష్‌బాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్, సిపిఎం నాయకులు బ్యాళ్ల అంజి, పైపల్లి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇంతియాజ్

సకాలంలో పన్నులు చెల్లించాలి : కమిషనర్ మల్లికార్జున

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలోని ప్రజలందరూ సకాలంలో మున్సిపల్ పనులను చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం 2023-24 సంవత్సరానికి ఇంటి పన్నులు ఏక మొత్తంలో చెల్లిస్తే ఐదు శాతం మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశం ఈనెల 30వ తేదీ వరకూ ఉంటుందన్నారు. కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించండి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం జిల్లాకేంద్రంలో డిఆర్ఒ కొండయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి, ప్రశాంతి గ్రామ్, విమానాశ్రయం ప్రాంతాల్లోని భూములు, ఇళ్ల స్థలాలను సంబంధిత విఆర్ఓ ముడుపులు తీసుకుని ఇష్టారాజ్యంగా ఇతరులకు అప్పజెబుతున్నాడని ఆరోపించారు. వెంటనే చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను కాపాడాలని, లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సభ్యులు పెద్దన్న, బ్యాళ్ల అంజి, గంగాధర్ పాల్గొన్నారు.

టెన్త్ మూల్యాంకనం రేట్లను పెంచాలి

డిఇఒ మీనాక్షికి యుటిఎఫ్ నేత వినతి

ప్రజాశక్తి-కొత్తచెరువు

పదో తరగతి మూల్యాంకనం రేట్లను పెంపుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.జయచంద్రారెడ్డి, కె.నాగేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం యుటిఎఫ్ శాఖ పక్షాన నిర్వహించిన ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదోవ తరగతి మూల్యాంకనం నిర్వహిస్తున్న నేపథ్యంలో మూల్యాంకనం రేట్లు పెంచాలన్నారు. గత పిఆర్‌సిలో ఇచ్చిన రేట్లు పేపర్‌కు రూ.6.60 పైసలు అప్పుడు 50 మార్కులకు మాత్రమే ఒక పేపర్ ఉండేదన్నారు. ఇప్పుడు ఒక పేపర్ 100 మార్కులకు ఉన్నందున రేట్లను పెంచాలని డిమాండ్ చేశారు. మూల్యాంకనం సెంటర్‌లో మౌళిక వసతులను పగడ్బందీగా నిర్వహించాలని కోరారు. 58 సంవత్సరములు పైబడిన ఉపాధ్యాయులను మూల్యాంక నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులు, గైనిక్ సమస్యలు గర్భిణులు, ఫీడింగ్ మదర్స్, వికలాంగులకు మినహాయింపు ఇవ్వాలన్నారు. రంజాన్ మాసంలో రోజాలో ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలన్నారు. వరండా అపాయింట్మెంట్ ద్వారా మూల్యాంకనం చేయు ఉపాధ్యాయులకు టిఏ, డీఏలు చెల్లించాలన్నారు. నాడు - నేడు ఫేస్-2 ఉన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మూల్యాంకనం నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అపరిస్కృతంగా ఉన్న సమస్యలు, సస్పెన్షన్లు, మెమోలు జారీ చేసిన వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. నాడు- నేడు ఫేస్-2లో భాగంగా ప్రధానోపాధ్యాయులు, స్థానిక నాయకుల ద్వారా మెటీరియల్ పర్చేజింగ్ విషయంలో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను పై అధికారుల దష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు కందుకూరి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

డిఇఒ మీనాక్షికి వినతిపత్రం సమర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి
www.prajasakti.com

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

వేసవికాలంలో చలివేంద్రాల ఏర్పాటు ప్రజలకు ఎంతో ఉపయోగమని సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి అన్నారు. ఈమేరకు సోమవారం పట్టణంలోని కోర్టు ఆవరణలో న్యాయవాదులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండాకాలంలో కోర్టుకు వచ్చే కక్షిదారులు, పోలీసులు, న్యాయవాదులకు ఈ చలివేంద్రం ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈమేరకు చలివేంద్రం నిర్వాహకులు న్యాయవాది కిషోర్‌కుమార్‌ను జడ్జి అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు సుబ్బారావు, ఎపిపి ఫక్రుద్దీన్, ఎజిపి కృష్ణారెడ్డితోపాటు జూనియర్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

పేదల కడుపు కొట్టిన వైసిపి

ధర్మవరంటౌన్ : పేదల కోసం టిడిపి హయంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్లను ఎత్తివేసి వైసిపి ప్రభుత్వం పేదల కడుపు కొట్టిందని టిడిపి నాయకులు మండిపడ్డారు. నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు టిడిపి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు పురుషోత్తంగౌడ్, పరిశే సుధాకర్, భీమనేని ప్రసాద్‌నాయుడు, హోటల్ మారుతి మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో కనీసం ఒక్కపూట పేదవాడు కడుపు నిండా భోజనం చేయలేని పరిస్థితికి వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. వైసిపి ప్రభుత్వానికి మద్యం అమ్మకాలపై ఉన్న శ్రద్ధ పేదవాడి ఆకలితీర్చే అన్నా క్యాంటీన్లపై లేదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్లను తిరిగి ఏర్పాటుచేసి పేదల కడుపు నింపుతామన్నారు. అనంతరం అన్నా క్యాంటీన్‌కు సహాయ సహకారాలు అందించిన శ్రీశైలం గురుస్వామిగౌడ్, శ్రీశైలం గగన్‌తేజ్‌గౌడ్, శ్రీశైలం విశాల్‌గౌడ్‌ను టీడీపీ నాయకులు అభినందించారు.

ప్రణాళికతో విద్యనభ్యసించాలి

ధర్మవరం టౌన్ : ప్రతి విద్యార్థి ప్రణాళికతో విద్యనభ్యసించాలని కాకతీయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల వ్యవస్థాకుడు మేడాపురం రామిరెడ్డి, కంటి వైద్య నిపుణులు ఉరుకుందప్ప, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి సూచించారు. సోమవారం స్థానిక కాకతీయ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే, అకడమిక్, కల్చరల్ గేమ్స్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా కష్టపడి, ఇష్టపడి చదివినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శెట్టిపి నిర్మల జయచంద్రారెడ్డి, డైరెక్టర్లు శెట్టిపి సూర్యప్రకాష్‌రెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

బత్తలపల్లి : ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించి అందుకు అనుగుణంగా పంటలు సాగు చేస్తే నాణ్యమైన దిగుబడి సాధించవచ్చని ఎడిఎ క్రిష్టయ్య, ఎఒ ఓబిరెడ్డి రైతులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో భూసార మట్టి పరీక్షల నిర్వహణపై రైతులకు ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకుంటూ పంట మార్పిడి చేస్తే అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉందన్నారు. అనంతరం భూసార పరీక్షలు నిర్వహణ ఎలా చేపట్టాలి.. భూసార పరీక్షలు నిర్వహించడానికి మట్టిని ఎలా సేకరించాలి.. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు ఎలా వేసుకోవాలి.. రైతులు పెట్టుబడికి ఖర్చులను ఎలా తగ్గించుకోవాలనే విషయాలపై అవగాహన కల్పించారు. అంతకు ముందు షేక్షావలికి చెందిన పొలంలో మట్టిని సేకరించి భూసార పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఇఒలు జగదీష్, వీరాంజనేయులు, ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే సంక్షేమ పథకాలు

బత్తలపల్లి : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకే చేరువేస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని ఎపి కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని బీసీ కాలనీ, వినాయక్ నగర్‌లలో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు తలుపులకు స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

బత్తలపల్లి : వైసిపి కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకష్ణారెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండలంలోని రాఘవంపల్లి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త చెన్నకేశవరెడ్డి కుమారుడు పవన్‌కుమార్‌రెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటామని ఇటీవల జరిగిన జరిగిన గుడ్‌మార్నింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు సోమవారం ఎమ్మెల్యే సోదరుడు పవన్‌కుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యర్రభూమి రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

ధర్మవరం టౌన్ : మండల పరిధిలోని ఏలుకుంట్ల సచివాలయంలో ఈనెల 18, 19, 20, 26, 27వ తేదీల్లో ఏర్పాటు చేయనున్న ప్రత్యేక ఆధార్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ మమతాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెంటర్‌లో 0 నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు ఆధార్‌కార్డును అప్‌డేట్ చేయనున్నట్లు తెలిపారు. దీంతోపాటు పదేళ్లుగా ఆధార్‌ను అప్‌డేట్ చేయనివారు కూడా చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్రాభివృద్ధి వైసిపితోనే సాధ్యం

గుడిబండ : రాష్ట్రాభివృద్ధి వైసిపితోనే సాధ్యమని ఆపార్టీ నాయకులు అన్నారు. మండల పరిధిలోని మోపురు గుండు గ్రామంలో సింగల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు. కార్యకర్తలు జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం .నువ్వే జగన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి జగనన్న ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కన్వీనర్ దేవరాజు, ఉపసర్పంచి శివలింగమ్మ కుమారుడు శివకుమార్‌తో పాటు వాలెంటీర్లు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

వారంలోపు బకాయిల వసూలు

కొత్తచెరువు : పంచాయతీకి రావాల్సిన బకాయిలు వారంలోపు వసూలు చేస్తామని కార్యదర్శి గోపాల్ తెలిపారు. కొత్తచెరువు మేజర్ గ్రామపంచాయతీలో ఇటీవల వారపు సంత, దినసరి సంత, బస్టాండు, సులభ కాంప్లెక్స్, షాపింగ్ గదులకు మార్చి నెలలో వేలం పాటలు నిర్వహించారు 2023.24 సంవత్సరానికి గాను డిపాజిట్ తో పాటు సంవత్సరానికి సరిపడే అర్ధ సొమ్మును చెల్లించాలని వేలంపాట నోటీసుల్లోనే తెలియజేశారు. అయితే ఇప్పటికే 18 రోజులు అవుతున్నా పాటదారులు పంచాయతీకి డబ్బులు చెల్లించలేదు. పైగా వారు యధావిధిగా గదులలో వ్యాపారాలు నిర్వహిస్తున్నారు వీటిపై గ్రామపంచాయతీ కార్యదర్శి గోపాల్ స్పందిసూ డిపిఒ ఆదేశాల మేరకు వ్యాపారులను కార్యాలయానికి పిలిపించి వారం రోజుల లోపల వేలం పాటలు పాడిన మొత్తం చెల్లించాలని చెప్పామన్నారు. అలా చెల్లించకపోతే డిపాజిట్ స్వాధీనం చేసుకుని వేలం పాటను రద్దు చేస్తామన్నారు.

తహశీల్దార్ కార్యాలయం తనిఖీ

గోరంట్ల : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సోమవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా కంప్యూటర్ గది, తహశీల్దార్ చాంబర్‌ను పరిశీలించారు. అధికారుల పనితీరుపై ఆరా తీశారు.

ఇఫ్తార్ విందుకు వితరణ

తలుపుల : మండల పరిధిలోని 22 మసీదుల్లో ఇఫ్తార్ విందుకు పాలెం సుధాకర్ లక్ష రూపాయలు వితరణ చేశారు. స్థానిక కుమార్ పేట మసీదులో ఈ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బహుద్దీన్, లాయర్ లోకేశ్వర్ రెడ్డి, మండల నాయకులు శంకర, బాబ్జాన్, సలీం తదితరులతో పాటు మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు ఇళ్ల పట్టాలివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి -పెనుకొండ

తహశీల్దార్‌తో మాట్లాడుతున్న నాయకులు

ఆటో కార్మికులకు ఇంటి స్థలాలు, ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ మేరకు వారు తమ డమాండ్లతో కూడన వినతపత్రాన్ని తహశీల్దార్ స్వర్ణలతకు సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ పట్టణంలో దాదాపుగా 700 మంది ఆటో కార్మికులు ఉన్నారని వీరు స్వయం ఉపాధితో రోజు వారి బాడుగ 300 రూపాయలతో వీరి కుటుంబం పోషించుకుంటున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి ఇల్లు లేక బాడుగ ఇళ్లలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీరికి ఇంటి స్థలం కేటాయించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ భూ బకాసురులతో కుమ్మక్కై పెనుకొండ పట్టణంలో ఉన్న ప్రభుత్వ స్థలాలు భూ కబ్జాల గురవుతున్న కూడా రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు.వెంటనే స్పందించి అధికారులు స్పందించి ఆటో కార్మికులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి బాబావలి ,మహబూబ్బాషా, సిఐటియు నాయకులు వజ్రం నాగప్ప ,షరీఫ్ ,రెడ్డప్పరెడ్డి, శ్రీరాములు ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఓబుల దేవర చెరువు

మండల వ్యాప్తంగా పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు రమణ, మండల అధ్యక్షులు కుళ్లాయప్ప డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తమ డిమాండ్లతో కూడిన వినిత పత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పనిచేస్తున్న కార్మికులకు సంవత్సరం వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. వేతనాలు కార్మికుల జీవన పరిస్థితులు కష్టంగా ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబు, రమేష్, రమణప్ప, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన

ప్రజాశక్తి - రొద్దం

రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన సాగుతోందని టిడిపి నాయకులు అన్నారు. మండలంలోని తాడంగిపల్లిలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈసందర్భంగా నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె రామకృష్ణ, క్లస్టర్ ఇన్‌ఛార్జి నాగేంద్ర, రమేష్, నాయకులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

టిడిపికి పూర్వ వైభవం తెద్దాం

సమావేశంలో మాట్లాడుతున్న గుండుమల

ప్రజాశక్తి - మడకశర

2024 లో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో నారా చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పార్థసారధి రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ గుండుమల తిప్పేస్వామి పిలుపునిచ్చారు . సోమవారం పట్టణంలోని యాదవ భవనంలో నిర్వహించిన తెలుగుదేశం కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ అబ్జర్వర్ పార్థసారధి రెడ్డి హాజరయ్యారు. సమావేశం నిర్వహణకు మునుపు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి అధిష్టానం పంపిన నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నియామక పత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024లో జరగబోవు ఎన్నికల్లోతెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. పార్టీ అధిష్టానాన్ని ధిక్కరించి వ్యవహరించే వ్యక్తుల పట్ల అధిష్టానం తీసుకుపోయే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. పార్టీకి అహర్నిశలు శ్రమించి కష్టపడ్డవారందరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కార్యనిర్వాహక కార్యదర్శి రాధాకృష్ణ, ఐదు మండలాల కన్వీనర్లు, పట్టణ అధ్యక్షులు మనోహర్, లక్ష్మీనారాయణ, కుమారస్వామి, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు భక్తర్ , తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, ఎసి సెల్ అధ్యక్షుడు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు ,

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తికి స్పందన

ప్రజాశక్తి-హిందూపురం

వినియోగదారుల అవసరాన్ని ఆసరాగ చేసుకుని వస్త్రాలతో ఇతర వస్తువులను నిర్ణీత ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే, అలాంటి దుకాణాలదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రాలజీ ఇన్స్‌పెక్టర్ శివశంకర్ హెచ్చరించారు. రంజాన్ సందర్భంగా పట్టణంలోని ముక్కడిపేట, ఇతర ప్రాంతాల్లో వస్త్ర వ్యాపారులు నూతన వస్త్రాలకు ఎలాంటి నిర్ణీత ధర లేకుండా విక్రయాలు జరుపుతున్నారు. ఈ విషయంపై ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సోమవారం లీగల్ మెట్రాలజీ ఇన్స్‌పెక్టర్ శివ శంకర్ ఆధ్వర్యంలో పట్టణంలో ముక్కడిపేట, మెయిన్ బజారు తదితర ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ముక్కడిపేటలో అధిక ధరలకు వస్త్రాలను విక్రయిస్తున్న నాలుగు దుకాణాలపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతు ప్రతి వస్తువుపైనా కంపెనీ నిర్ణీత ధర ఉండాలన్నారు. నిబంధనలు అతిక్రమించి అధిక ధరలకు విక్రయాలు జరిపితే శాఖ పరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో లీగల్ మెట్రాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి -పెనుకొండ

ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు నేరుగా అందుతున్నాయని ఎమ్మెల్యే శంకర్ నారాయణ పేర్కొన్నారు. సోమవారం నగర పంచాయతీ లోని 18వ వార్డు ఆల్విన్ కాలనీలో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ మంగమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు వైస్ ఛైర్పర్సన్ నందిని రెడ్డి, వైసిపి నాయకులు జయశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం ద్వారా వారి కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ ప్రజలు తాగునీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టిక తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఫరూక్, వైస్ చైర్మన్ సునీల్, టౌన్ కన్వీనర్ నరసింహ, మండల కన్వీనర్ నాగలూరు బాబు, ఎంపిడిఇఒ శివశంకరప్ప,కమిషనర్ వంశీ కష్ణ భార్గవ,కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు,వైసిపి నాయకులు,నగర పంచాయతీ అధికారులు,సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,సచివాలయ కన్వీనర్లు, గహ సారథులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

డిఎఒపై చర్యలకు డిమాండ్

ధర్నాలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి -పెనుకొండ

భూ వివాదానికికారణమైన డిఎఒను సస్పెండ్ చేయాలన్న డిమాండ్‌తో భూ హక్కుదారులు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, కెవిపిఎస్ సంఘాలు నాయకులు, భాదితులకు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా భాదితులు మాట్లాడుతూ ముస్రాఫ్, ముస్తారక్ ,ముక్రం లు మాట్లాడుతూ పట్టణంలో సర్వేనెంబర్ 453-1, 453-4,451 సర్వే నంబర్లలో 6 ఎకరాలు భూమి ఉందన్నారు. పూర్వీకుల ఆస్తి అన్యాయక్రాంతం కావడానికి హైకోర్టు ఉత్తర్వులను దారిమళ్లించి మోసం చేసిన పెనుకొండ తహసీల్దార్,ప్రస్తుత పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజనల్ పరిపాలన అధికారి గా విధులు నిర్వహిస్తున్న నాగరాజు ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. డిఎఒ నాగరాజు నుంచి తమకు ప్రాణహాని ఉందంటూ పాల సేకరణదారులు రామాంజి, వెంకటేష్, గిరి, పార్వతమ్మల నుండి ప్రాణహాని ఉందని సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన సబ్ కలెక్టర్ తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన చేసి తనను ఆరోపిస్తున్న వారిని పోలీసులతో చర్చించి బైండవర్ చేసే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్దన్న, సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, వెంకట రాముడు, నారాయణ, సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, నాయకులు కొండా వెంకటేశులు, చేనేత కార్మిక సంఘం నాయకులు నారాయణస్వామి,వజ్రం నాగప్ప, మహబూబ్ బాషా, రెడ్డప్పరెడ్డి, షరీఫ్, రాజు రావు, మహేష్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహ సౌకర్యం

ప్రజాశక్తి - కదిరిఅర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అర్హులందరికీ గృహ సౌకర్యం కల్పిస్తామని స్థానిక ఎమ్మెల్యే సిద్దారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఎంపిపిలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు కార్యకర్తలు, అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పక్కాగృహాలు మంజూరు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొదట ప్రాధాన్యతగా జగనన్న హౌసింగ్ కాలనీలో మంజూరైన ఇంటి నిర్మాణాలను చేపట్టాలన్నారు.. జగనన్న కాలనీలో ఇష్టం లేని వారికి పట్టాలు వెనక్కి తీసుకోవాలని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి కి ఇంటి నిర్మాణాలు చేపట్టే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు.

స్పందన ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

సమస్యలు వింటున్న ఎస్పీ

స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలలనుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఎస్పీ ప్రతి పిటీషనర్ తో స్వయంగా మాట్లాడి వారి సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కెవి. రామకృష్ణప్రసాద్, ఎస్‌బి డిఎస్‌పి ఉమా మహేశ్వర రెడ్డి, ఎస్‌బి సిఐ రవీందర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు

నీచ రాజకీయాలకు పాల్పడుతున్న వైసిపి

ప్రజాశక్తి-హిందూపురం

యువనేత నారా లోకేష్ పాదయాత్రకు వస్తున్న విశేష స్పందనను చూసి తట్టుకోలేక వైసిపి మార్ఫింగ్ రాజకీయాలకు పాల్పడుతోందని టిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మినారాయణ విమర్శించారు. వైసిపి నాయకులు నారా లోకేష్ పాదయాత్ర పై చేస్తున్న వ్యంగ వ్యాఖ్యలు, మార్ఫింగ్ చేసి చూపిస్తున్న ప్రచారాన్ని టిడిపి నాయకులు ఖండించారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే నివాసం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో అంబికాతో పాటు టిడిపి పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్ మాట్లాడారు. వైసిపి అధికారంలో ఉండి దళితులకు ఏమీ చేయలేయక డాక్టర్ సుధాకర్ లాంటి వాళ్ళని పొట్టన పెట్టుకుందన్నారు. ఇప్పటికే వైసిపి పాలనలో దాదాపు 400 మంది దళితుల పైన అక్రమ కేసులో బనాయించడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఎన్ని మార్ఫింగ్ వీడియోలో పెట్టినా రాష్ట్రంలో దళితులు వైసిపిని నమ్మరని అన్నార. ఈ సమావేశంలో మండల కన్వీనర్లు అశ్వర్థ రెడ్డి, జయప్ప, రాష్ట్ర కార్యదర్శులు కొల్లుకుంట అంజనప్ప, రామాంజినమ్మ, అమర్నాథ్, నాయకులు చంద్రమోహన్ యాదవ్, రాఘవేంద్ర, ప్రెస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

క్లాప్‌ను వంద శాతం అమలు చేద్దాం

హిందూపురం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న క్లాప్ కార్యక్రమాన్ని హిందూపురం పురపాలక సంఘంలో వంద శాతం అమలు చేసి స్వచ్ఛ హిందూపురం లక్ష్యంగా ముందుకు వెళదామని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పురపాలక కార్యాలయంలో పట్టణ పారిశుధ్యంపై సచివాలయ శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. క్లాప్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ ప్రచారం చేసి ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ చేపట్టాలన్నారు. హిందూపురం పురపాలక సంఘంలో రోజుకు 45టన్నులు తడి చెత్త, 15టన్నులు పొడి చెత్త సేకరణ జరుగుతుందన్నారు. తడి చెత్తలో కనీసం 10శాతం వారి ఇళ్ల వద్దే ఎరువులు తయారు చేసుకునే విధంగా ప్రజలను చైతన్య వంతుల్ని చేయాలన్నారు. నూతన డంప్ యార్డును వినియోగంలోకి తీసుకువచ్చి, పట్టణంలో సేకరించిన చెత్తను అక్కడికే తరలించాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్స్‌పెక్టర్ నెట్టిగల్లు, శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రీలు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో నవరత్నాల వెలుగులు

మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ

ప్రజాశక్తి-హిందూపురం

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలతో ప్రతి ఇంట్లో వెలుగులు నిండాయని, ఈ విషయాన్ని స్వయంగా ప్రజలే చెబుతున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అన్నారు. సోమవారం పురపాలక సంఘంలో పలు వార్డుల్లో 'జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. 28వ వార్డులో పాల్గొన్న చైర్‌పర్సన్ ఇంద్రజ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పేకాటజూదరుల అరెస్టు

ధర్మవరం టౌన్ : పట్టణంలోని శివనగర్ సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేయడంతోపాటు రూ.55 వేలు నగదును స్వాధీనం చేసుకున్నట్టు వన్‌టౌన్ సీఐ సుబ్రమణ్యం తెలిపారు. ఈమేరకు సోమవారం రాత్రి ఆయన విలేఖరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. శివానగర్‌లోనిబీఎస్ఆర్ పాఠశాల సమీపంలో కొందరు పేకాట ఆడుతున్నట్టు సమాచారం రావడంతో తాను సిబ్బందితో వెళ్లి పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న నిందితులను అరెస్టు చేసి రూ.55 వేలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది జాకీర్‌హుస్సేన్, శివ, అబ్దుల్లా, పాల్గొన్నారు.

మృతుని వివరాలు గుర్తింపు

బత్తలపల్లి : మండలంలోని యర్రాయపల్లి సమీపంలో హెచ్ఎల్‌సి కాలువ వద్ద పొలాల్లో పడేసిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఆచూకీ లభించింది. మృతుడు అనంతపురం బుడ్డప్పనగర్‌కు చెందిన షేక్‌బాబా ఫకృద్దీన్ (35)గా గుర్తించారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ టివి హర్ష ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అనంతపురం బుడ్డప్పనగర్‌కు చెందిన హాసన్ కుమారుడు షేక్ బాబాఫకర్దీన్ ఫ్లవర్ డెకరేషన్ పని చేసి జీవనం సాగించేవాడు. ఈనేపథ్యంలో యర్రాయపల్లి సమీపంలో శవమై తేలడంతో పోలీసులు గుర్తు తెలియని కేసుగా నమోదు చేశారు. ఈ విషయం దినపత్రికల్లో ప్రచురితం కావడంతో ఫొటోను గుర్తు పట్టిన బంధువులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించినట్లు తెలిపారు. మృతికి కారణాలు తెలియరాలేదన్నారు. అయితే బాబాఫకృద్దీన్ స్నేహితులు, ఇతరులు ఫోన్ నెంబర్ల ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్యతోపాటు ముగ్గురు సంతానం ఉన్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

గుడిబండ : మండల పరిధిలోని భూతప్ప కనుమ సమీపంలో సోమవారం ద్విచక్ర వాహనం కారు ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు నటరాజ్ తీవ్రంగా గాయపడ్డాడు. మండలంలోని కొంకల్లు గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనాల మెకానిక్ నటరాజ్ మడకశిరలో ద్విచక్ర వాహనాల మెకానిక్ షాపు నిర్వహిస్తున్నారు. రోజు తన స్వగ్రామం కొంకలు గ్రామం నుంచి ఉదయం వెళ్లిసాయంత్రం స్వగ్రామానికి చేరుకుంటుండేవాడు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం తన స్వగ్రామం కొంకల్లు నుంచి మడకశిర కు వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలోని భూతప్ప కనుమ సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. గమనించిన వాహనచోదకులు నటరాజ్‌ను 108 సాయంతో మడకశిర ఆసుపత్రికి తరలించారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

కొత్తచెరువు : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ భాస్కర్ నాయుడు తెలిపారు. కొత్తచెరువులోని శివ సాయి డిగ్రీ కళాశాలలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన భాస్కర్‌నాయుడు మాట్లాడుతూ మొక్కలు నాటి పచ్చదనానికి కృషి చేయాలన్నారు. కొండలకు, అడవులకు నిప్పు పెట్టడం ద్వారా అందులోనే పచ్చని చెట్లు వన్యప్రాణులు అగ్నికి ఆహుతి అవుతున్నాయన్నారు. విద్యార్థులు వీటిపైన ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ద్వారా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆదిశేషప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

పుట్టపర్తి రూరల్ : శ్రీ సత్య సాయిజిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తతో ఉండాలని జిల్లా మలేరియా నివారణాధికారి డాక్టర్ కుల్లాయప్ప నాయక్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా మలేరియా కార్యాలయంలో మలేరియా నివారణాధికారి ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లాలోని అన్ని తాలూకాల మలేరియా సభ్యులతో అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని గ్రామాలలో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి జ్వరాల బారిన బారిన ప్రజలు ఎవరు ఇబ్బందులకు గురికాకుండా చూడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు. 25వ తేదీన జిల్లా వ్యాప్తంగా ప్రపంచ మలేరియా దినోత్సవం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. శ్రీసత్యసాయి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య ఆరోగ్య, సిబ్బంది ప్రతి శుక్రవారం డ్రై డే, ఫ్రైడే తప్పకుండా నిర్వహించాలని నిర్లక్ష్యం వహిస్తే మెమోలు జారీ చేస్తామన తెలపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మలేరియా అధికారి లక్ష్మీ నాయక్, జిల్లాలోని మలేరియా సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయించాలని వినతి

కదిరి టౌన్:. కదిరి పట్టణంలో హిందువులకు నిర్దిష్టమైన శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని జనసేన పార్టీ ఇంఛార్జి భైరవ ప్రసాద్ డిమండ్ చేశారు.ఈ మేరకు సోమవారం కదిరి ఆర్డీవో రాఘవేంద్రను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కదిరి జనసేన పార్టీ తరపున మూడు సార్లు వినతులు అందజేశామని అయినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కాయల చలపతి, లీగల్ సెల్ కూగటం రవీంద్ర, జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల, వానిల్లి అంజిబాబు, గంగాధర్, గంగరాజు, చంద్రశేఖర్, ఆదిశేషు, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి పనులకు సహకరించండి

లేపాక్షి : జాతీయ రహదారి పనులను వేగవంతం చేయించాలని కలెక్టర్ అరుణ్‌బాబు అన్నారు. ఈ మేరకు ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. మండలం లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్తీక్, తహధశీల్దార్ బాబు. సిబ్బంది పాల్గొన్నారు

కెజిబివిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

లేపాక్షి : మండల కేంద్రం లోని కెజిబివిలో బైపీసీలో చేరాలనుకునే విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ నీలిమ తెలిపారు. అదేవిధంగా తొమ్మిదవ తరగతి లో కూడా రెండు సీట్లు ఖాళీగా ఉన్నాయని అర్హులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి

సోమందేపల్లి : మండల పరిధిలోని తుంగోడు గ్రామ సచివాలయానికి ప్రభుత్వం మంజూరు చేసిన నూతన ఆధార్ కేంద్రాన్ని వైసిపి మండల కన్వీనర్ నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సావిత్రి సోమవారం ప్రారంభించారు. మండల ప్రజలు ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గౌతమి, రంగా, రమేష్, నందిని, నాయక్, చంద్ర, ధనుంజయ్, ఉష, వైసిపి నాయకులు సూర్య ప్రతాపరెడ్డి, సుదర్శన్, లక్ష్మీపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Senior Civil Judge :Hindupur

O.S.No.14/2020

Between:

S.Vishal minor Guardian rep by his mother E.Vasudha Reddy ...Plaintiff

And

Smt. Kamalamma and other ...Defendants

D3: Joshna D/o S.N. Lakshminarayana Reddy, aged 49 years.

D4: Jhansi D/o S.N. Lakshminarayana Reddy, aged 44 years.

D3 and D4 are resident of D.No.28-9-253, Singireddipalli Village, Hindupur Mandalam, Anantapur Dist., Now Sri Sathya Sai Dist.

Notice to Defendant No.3 and 4

Where as the Plaintiff filed suit against you for partition and you have appear on 21-4-2023 at 10-30 A.M. before the Hon'ble court, either person or though an advocate, otherwise the matter will be decided set exparte.

Kum A.Kalavathi, Advocate
Hindupur.